క్లుప్తంగా

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

గార్ల: ఆటో, టాక్సీ, ట్రాలీఆటో, స్కూల్ బస్సు లో డ్రైవర్లుగా పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈమేరకు రవాణా రంగ కార్మిక సంఘర్ష్ యాత్ర వాల్‌పోస్టర్లను ఆయన గార్లలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 4న మహబూబాబాద్‌కు రవాణా రంగ కార్మిక సంఘర్ష్ యాత్ర రానున్న తరుణంలో మండలం నుంచి కార్మికులు యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కొండల్‌రెడ్డి, షరీఫ్, మోహన్‌రావు, రాంబాబు, శ్రీను, మహేష్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు



మహబూబాబాద్: జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుకు పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మురళీధర్‌స్వామి, వెంకట్‌రెడ్డి, రామోజీ, వెంకన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డీఈఓకు..

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు డీఈఓ పి.రామారావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చాగంటి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు రజిత, ఉపాధ్యక్షులు డి.భద్రునాయక్, నాగార్జున, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, యాకయ్య, రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

సొసైటీ డైరెక్టర్ మృతి

కురవి: కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన కురవి ఆంధ్రాబ్యాంకు కర్షక సేవా సహకార సంఘం డైరెక్టర్, అయ్యగారిపల్లి గ్రామ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొడ్డుపల్లి బిక్షం(58) సోమవారం మృతి చెందాడు. బీఆర్‌ఎస్ యూత్ నియోజకవర్గ నాయకుడు డీఎస్ రవిచంద్ర, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గుర్తు తెలియని వ్యక్తి..



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఇల్లందు బైపాస్‌రోడ్డులో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడని టౌన్ ఎస్సై బైరు గోపి సోమవారం తెలిపారు. సదరు వ్యక్తి మృతిచెంది ఉన్న సమాచారాన్ని ఆర్‌ఓబీ, జ్యోతిరావుపూలే విగ్రహ సమీపంలో గల స్థానికులు పోలీసులకు చెప్పారన్నారు. సంఘటన స్థలానికి చేరుకుని గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం గదిలో భద్రపరిచామని తెలిపారు. ఆ వ్యక్తిని ఎవరైనా గుర్తు పడిగే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

ముల్కలపల్లిలో చోరీ

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు చాగర్లమూడి హరిశ్చంద్రయ్య ఆదివారం ఖమ్మంలోని తన కూతురు ఇంటికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి రూ.55వేల నగదు చోరీ చేశారు. క్లూస్ టీం ఘటనాస్థలంలో ఆధారాలు సేకరించగా ఎస్సై ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో సోమవారం అందనాలపాడుకు చెందిన గొర్రె సాంబశివరావు ద్విచక్రవాహనంపై ఖమ్మం వెళ్తుండగా ముల్కలపల్లి సమీపంలో మేకలు అడ్డు రావడంతో వాహనం అదుపు తప్పి గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

ప్రజాసమస్యలు విస్మరిస్తున్న ప్రభుత్వం

కొత్తగూడ: బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజా సమస్యలు పట్టవని బీజేపీ రాష్ట్ర నాయకుడు భుక్య రాజు అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్ల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. విద్యార్థులకు వంటలు చేసే దగ్గర నుంచి హాస్టల్‌లను శుభ్రం చేసే వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తాటి కృష్ణ, బలరాం, రమేష్, నవీన్ నాయక్, మురళి, రవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు

చిన్నగూడూరు: ఇటీవలే మోకాలి శస్త్ర చికిత్స చేయించుకున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను పలువురు అధికారులు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నూకల శ్రీ రంగారెడ్డి పరామర్శించారు. సోమవారం ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు శ్యాంసుందర్, సరస్వతి, అపర్ణ, ధన్‌సింగ్, సత్యనారాయణ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ఏకాదశి పూజలు

ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకున్న భక్తులను ఆశీర్వదించడానికి మహావిష్ణువు భూమి మీదకు వచ్చి దీవిస్తాడని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందుకని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను గ్రామాలలో వాడవాడలా ఊరేగించారు. మహబూబాబాద్‌లో అనంతాద్రి శ్రీ జగన్నాథ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఎంపీ కవిత ప్రత్యేక పూజలు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: పూజలో పాల్గొన్న ఎంపీ కవిత, తదితరులు



డోర్నకల్: క్యూలో నిల్చున్న భక్తులు



నెల్లికుదురు: మధనతుర్తిలో పూజలు చేస్తున్న భక్తులు



కురవి: గుండ్రాతిమడుగులో జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి పూజలు



మహబూబాబాద్ రూరల్: పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, తదితరులు



గార్ల: దర్శించుకుంటున్న భక్తులు



మరిపెడ: శ్రీరాముడి ఊరేగింపులో భక్తులు



గూడూరు: భక్తుల పూజలు



కేసముద్రం: కేసముద్రం: అమీనాపురంలో..

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



రాజేందర్

కేసముద్రం: ఇనుగుర్తి మండలం మీట్యా తండాకు చెందిన బానోతు రాజేందర్ ఢిల్లీ లో ఈనెల 4 నుంచి 8వతేదీ వరకు జరిగే సీనియర్ జాతీయస్థాయి టెన్నీస్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ కొమ్ము రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 1న రంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర టెన్నీస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్త్రీ, పురుషుల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా జట్టు తరఫున రాజేందర్ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నాడు.

క్రీడలతో స్నేహభావం పెంపొందించుకోవాలి

పెద్దవంగర: క్రీడలతో స్నేహభావం పెంపొందించుకోవాలని ఎస్సై ఎస్కే రియాజ్ పాషా అన్నారు. మండలంలోని చిట్యాల గ్రామంలో నేటి నుంచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు మాజీ ఎంపీటీసీ యండీ రహీముద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అనుమతి కోరుతూ ఆహ్వానం పత్రాన్ని అందజేశారు. మొదటి బహుమతి రూ. 20,016, ద్వితీయ బహుమతి రూ.15,016, ఉత్తమ నగదుతో పాటు షీల్డు లు, ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ప్రోత్సహకాలు అందజేస్తామని క్రీడా నిర్వహకుడు, మాజీ ఎంపీటీసీ రహీముద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నారా బోయిన రాంచరణ్, గుంటుక హరీష్, దేశెట్టి వెంకటేష్, పాలవెల్లి నరేష్, ఎండి. రియాజ్, పిట్టల తరణ్, సతీష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

రొయ్యల పెంపకంతో అధిక ఆదాయం



తొర్రూరు: అమ్మాపురం చెరువులో రొయ్యపిల్లలను వదులుతున్న మత్స్యశాఖ అధికారులు

తొర్రూరు: రొయ్యల పెంపకంతో మత్స్యకారులకు ఆదాయం లభిస్తుందని మత్స్యశాఖ ఏడీ భారతి, జిల్లా మత్స్యశాఖ అధికారి అల్లు నాగమణి అన్నారు. మండలంలోని అమ్మాపురం పెద్ద చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో రొయ్య పిల్లలను వదిలారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని, వారు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటునందిస్తుందన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్, మండల అధ్యక్షుడు కొత్తూరు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: రొయ్యల పెంపకంతో అధిక ఆదాయం సంపాదించవచ్చని మత్స్యపారిశ్రామిక ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు పులిగుజ్జ అన్నారు. సోమవారం మండలంలోని చిట్యాల గ్రామంలో రాష్ట్ర మత్స్యశాఖ అధికారి విష్ణు సమక్షంలో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన 50వేల రొయ్య పిల్లలను వదిలారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు పిట్టల వెంకన్న, నాయకులు వెంకన్న, జగదీష్, రమేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం



జ్యూట్ బ్యాగులు అందిస్తున్న మున్సిపల్ చైర్మన్, క్లబ్ ప్రతినిధులు

తొర్రూరు: లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పరశరాములు జన్మదినం సందర్భంగా సోమవారం డివిజన్ కేంద్రంలో లయన్స్‌క్లబ్, సేవా తరుణి సంస్థల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తొర్రూరు, అమ్మాపురం గ్రామాల్లో షుగర్, బీపీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కూరగాయల మార్కెట్‌లో జనపనార సంచులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేయడంతో పాటు నిరుపేద మహిళలకు చీరలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మురళీధర్, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మాదారపు వేణుగోపాల్, సేవా తరుణి అధ్యక్షురాలు దీప, రీజియన్ చైర్మన్ వెంకన్న, జోన్ చైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ బహూకరణ

దంతాలపల్లి: లయన్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కన్నా పరశురాములు పుట్టినరోజు సందర్భంగా మండలంలోని దాట్ల గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారు కుట్టు మిషన్ బహూకరించారు. క్లబ్ ఆఫ్ తొర్రూరు జోనల్ చైర్మన్ ప్రతాపుని వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు సంజమ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ నాయకులపై చర్య తీసుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ముదిరాజ్‌లు

గూడూరు: ఏజెన్సీ మండలమంటూ ఆదివాసీ చట్టాల పేరుతో ముదిరాజ్‌లను భయభ్రాంతులకు గురిచేసే తుడుందెబ్బ నాయకులపై చర్య తీసుకోవాలని మత్స్య పారిశ్రామిక సంఘం సొసైటీ, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పాండవుల మల్లయ్య కోరారు. మండల కేంద్రంలో సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అనాదిగా తాము చేపలు పట్టుకుంటూ జీవనం గడుపుతున్న చేపల చెరువులపై ముదిరాజ్‌లకు హక్కు ఉందంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను చూపుతూ.. తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు, పోలీసుస్టేషన్‌లో ఎస్సై దిలీప్‌కు వివరించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం చేపల చెరువులలో హక్కు ఉందంటున్న తుడుందెబ్బ నాయకులపై చర్య తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, భిక్షపతి, శివ, కుమార్, రవి, చంటి స్వామి, మహిళలు పాల్గొన్నారు.

సంఘాల క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



కురవి: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ

కురవి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) 2023 వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్, డైరీని సోమవారం ఎంఈఓ పూల్‌చంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, వకుమార్, వెంకటేశ్వర్లు, మధుసూదన్, ఎల్లయ్య పాల్గొన్నారు. అలాగే స్థానిక సిద్ధార్థ హైస్కూల్‌లో క్యాలెండర్‌ను ప్రిన్సిపాల్ అల్వాల కార్తీక్, ఆవిష్కరించారు.

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్..

గార్ల: సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్‌ను శ్రీసాయిగౌరీ జ్యూవలరీ యజమాని టి.విజయ్‌కుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జడ శ్రీను, కత్తి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం..

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం, మండల అధ్యక్షుడు ముల్క మురళీ, కట్టయ్య, శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

మహబూబాబాద్: కలెక్టర్ కార్యాలయంలో సోమవారం టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను కలెక్టర్ కె శశాంక ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, మురళీకృష్ణ, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

కేసముద్రం: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో టీపీటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్లను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు చీకటి వెంకట్రాంనర్సయ్య, నర్సింహరాజు, రాధిక, నర్సయ్య, మోహనకృష్ణ పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్ల పంపిణీ

డోర్నకల్: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన ఇద్దరు మహిళలకు సోమవారం మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న కేసీఆర్ కిట్లు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ కనకదుర్గ, సిబ్బంది సంధ్యారాణి, శాంత పాల్గొన్నారు.

పరిశ్రమ ఏర్పాటుతో లబ్ధి

తొర్రూరు: మండలంలోని గోపాలగిరిలో ఆయిల్ పాం పరిశ్రమ ఏర్పాటు కానుందని, దీంతో పంట పండించే రైతులకు లబ్ధి చేకూరుతుందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయిల్‌ఫెడ్ కార్యాలయంలో సంస్థ ఎండి సురేందర్‌రెడ్డి, జీఎం సుధాకర్‌రెడ్డిలను ఎంపీపీ పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాడు.

మండల కమిటీ ఎన్నిక

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో సోమవారం గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఇనుగుర్తి మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం మండల అధ్యక్షుడిగా చిన్నాల కట్టమల్లుయాదవ్, కార్యదర్శి పూజారి వెంకటేష్, గౌరవ అధ్యక్షుడు చిన్నాల కట్టయ్య, గౌరవ సలహాదారు విజయ్, ఉపాధ్యక్షులు జక్కుల రవి, ముత్తయ్య, సూరయ్య, యాకాంబ్రం, సహాయ కార్యదర్శులు ఉమేష్‌చంద్ర, వీరన్న, కోశాధికారిగా కుమార్ ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు మల్లయ్య తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



నెల్లికుదురు: అరెస్టయిన నాయకులు

నెల్లికుదురు: గ్రామ పంచాయతీల ద్వారా సర్పంచ్‌లతో వివిధ రకాల పనులను చేయించి వాటికి డబ్బులను జమచేయకుండా వారి జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడల్ల యాదవరెడ్డి అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హైదారాబాద్‌లో ముట్టడికి ఇచ్చిన పిలుపు మేరకు ముట్టడికి తరలివెళ్లకుండా ముందస్తుగా పోలీసుల చేత హౌస్ అరెస్టు చేయించడం కేసీఆర్ ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమన్నారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షుడు బైరు అశోక్ గౌడ్, బాలాజీ నాయక్, మౌనేందర్, పూర్ణచందర్, సతీష్, యాకయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలో గుగులోతు దస్రూనాయక్, అల్లం నాగేశ్వర్‌రావు, గుజ్జునూరి బాబురావు, నాగేశ్వర్‌రావుతోపాటు, మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి మద్దతు తెలిపారు.

దంతాలపల్లి: మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు బట్టునాయక్, దాట్ల ఎంపీటీసీ సతీష్, దంతాలపల్లి ఎంపీటీసీ యాకయ్య, తదితరులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై కూచిపుడి జగదీష్ తెలిపారు.

డోర్నకల్: డోర్నకల్‌లో జగదీష్, శ్రీనివాస్, తారాచంద్, ప్రవీణ్, అనంతుల ఉపేందర్‌గౌడ్, గౌస్ తదితర కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని మధ్యాహ్నం విడిచిపెట్టారు.

మరిపెడ: మరిపెడ కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. తాజుద్దీన్, అజీజ్, గంగయ్య, కృష్ణనాయక్, ఉపేందర్, కుమార్, శ్రీను, మహేష్, సాయి, రాజేష్ తదితరులున్నారు.

కురవి: హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా సీరోలు, కురవి పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను సోమవారం ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. జెరిపోతుల రంగన్నగౌడ్, సురేష్, శ్రీను, బాలాజీ, సుధాకర్, వెంకన్న, మల్లయ్య, జవహర్‌లాల్ ఉన్నారు.

హౌస్ అరెస్టును నిరసిస్తూ రాస్తారోకో

గార్ల: హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అక్రమ హౌస్ అరెస్టును నిరసిస్తూ సోమవారం గార్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, ఎంపీటీసీలు వెంకట్ లాల్, నాగమణి, శంషాద్‌బేగం, కృష్ణ, వినోద, భీమా, రాము, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆలయ వార్షికోత్సవ ఏర్పాట్ల పరిశీలన

మరిపెడ రూరల్: మరిపెడ మండలం బీచ్‌రాజ్‌పల్లి గ్రామ శివారు కొండపైగల అభయాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం ఈనెల 3,4 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. సర్పంచ్ నాతి కృష్ణ, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు దిగజర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట తప్పిన మోదీ

మరిపెడ: కార్పొరేట్ సంస్థలకు ప్రధానమంత్రి మోదీ, అమిత్‌షాలు అండగా ఉన్నారని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకులు భూక్య ప్రవీణ్‌నాయక్ అన్నారు. మరిపెడలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వస్తే పేదల ఖాతాల్లో రూ.15లక్షల కోట్లు వేస్తామని మోదీ చెప్పిన మాటలు తప్పారన్నారు.

ఈవెంట్స్‌లో అర్హత సాధించిన అన్నదమ్ములు

కురవి: ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సోమవారం ఖమ్మంలో నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షలో(ఈవెంట్స్)లో అన్నదమ్ములు అర్హత సాధించారు. కురవి మండలంలోని తిర్మలాపురం గ్రామానికి చెందిన కొర్ని శ్రావణ్(అన్నయ్య) ఎస్సై ఉద్యోగానికి అర్హత సాధించగా, తమ్ముడు ఈశ్వర్ ఎస్సైతోపాటు కానిస్టేబుల్ ఉద్యోగానికి అర్హత సాధించాడు.

అధ్యక్షుడిగా సాయికిరణ్

మహబూబాబాద్ రూరల్: శ్రీశ్రీ కళావేదిక మహబూబాబాద్ జిల్లా యవజన విభాగం అధ్యక్షుడిగా కానుకుర్తి సాయికిరణ్, ఉపాధ్యక్షుడిగా చిర్ర సతీష్, ప్రధాన కార్యదర్శిగా ఎం.విజయ్‌కుమార్, కార్యదర్శులుగా ఎం.మనోజ్, వేణు, సహాయ కార్యదర్శిగా వేముల రోహిత్‌ను నియమించామని కళా వేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సోమవారం తెలిపారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

బయ్యారం: రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు బయ్యారంలో ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్‌సారథి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈసమావేశంలో నాయకులు కె.శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్, వెంకన్న, రంగయ్య, పద్మ, కళింగరెడ్డి, రాజు, వీరన్న, స్వామి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల డిమాండ్లను పరిష్కరించాలి



మాట్లాడుతున్న చిన్న చంద్రన్న

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు తమ నిధులు విడుదల చేయాలని చేస్తున్న ఆందోళనను, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి 1వ వార్డులో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా సమావేశం నిర్వహించగా చంద్రన్న హాజరై మాట్లాడారు. గ్రామ పంచాయతీ వ్యవస్థను తెలంగాణ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, కేంద్రం నుంచి వస్తున్న నిధులు గ్రామ పంచాయతీలకు అందకుండా దారి మళ్లించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు పూనేం ప్రభాకర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం, నాయకులు ముంజంపల్లి వీరన్న, కె.భాస్కర్‌రెడ్డి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకన్న, శంకర్ పాల్గొన్నారు.

కుట్టుమిషన్ శిక్షణలో నైపుణ్యం పొందాలి

పెద్దవంగర: ఉచిత కుట్టుమిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని చిట్యాల గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని పరిశీలించారు. సౌకర్యాల కల్పనపై ఆరా తీశారు. కార్యక్రమంలో డీపీఎం నళిని, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఏపీఎ నరేంద్ర కుమార్, ఏఈఓ మానస, జీపీ కార్యదర్శి రాజు, నాయకులు రమేష్, సీసీలు సుధాకర్, సీఏలు మమత, స్వాతి, రోజా, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఏబీవీపీ సర్వే

మహబూబాబాద్ రూరల్: ఏబీవీపీ మానుకోట నగరశాఖ ఆధ్వర్యంలో మండలంలోని కంబాలపల్లిలో సమస్యలపై సోమవారం సర్వే నిర్వహించారు. కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పక్కనే ఉన్న కిరాణాషాపులో విద్యార్థులకు ఇబ్బంది కలిగించే వస్తువులను అమ్మకుండా చర్య తీసుకోవాలని కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి అచ్చ సుజీత్, సిరి, సురేష్, నితిన్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

కేసముద్రం: ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడు గొడుగు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో జరిగిన సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌లు సంఖ్యాపరంగా ఉన్నప్పటికీ, సరైన ప్రాతినిధ్యం లేక రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిపోతున్నారన్నారు. అదేవిధంగా జిల్లాలో అనేక చోట్ల చెరువుల్లో కొందరు విద్యుత్‌షాక్‌తో చేపలను చంపడం, దోపిడీకి పాల్పడి విక్రయిస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగకుండా సామూహికంగా ఎదుర్కోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్, జిల్లా అధ్యక్షుడు సహదేవ్, సంఘం జిల్లా కన్వీనర్ గుండ వెంకన్న, సూరయ్య, వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా డోర్నకల్ రైల్వే ప్లాట్‌ఫాం



ప్లాట్‌ఫాంపై వదిలేసిన ఆహారపదార్థాలు

డోర్నకల్: డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల ఒకటో నంబర్ ప్లాట్‌ఫారంపైనే స్నానాలు చేస్తున్నారు. కన్యాకుమారి నుంచి కోర్బా వెళ్తున్న యాత్రా స్పెషల్ ఎక్స్‌ప్రెస్ గంటన్నర పాటు స్థానిక రైల్వేస్టేషన్‌లో నిలిచింది. ప్రయాణికులు పెద్ద సంఖ్యలో ప్లాట్‌ఫారంపై నల్లాల నీటితో స్నానాలు చేశారు. ప్లాట్‌ఫారంపై రైలు నిలిచిన సమయంలో ప్రయాణికులు టాయిలెట్లను వినియోగించడంతో తీవ్ర దుర్గంధంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత రాత్రి ప్రయాణికులు ఆహార పదార్థాలను ప్లాట్‌ఫారంపై పడేయడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.